## క్లుప్తంగా

### చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు

తెర్లాం: చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని తెర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారిణి దీక్షితారాణి సూచించారు. స్థానిక గ్రామ సచివాలయం–1లో చిన్నారులకు టీకాలు వేస్తున్న కార్యక్రమాన్ని గురువారం పరిశీలించిన ఆమె తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎటువంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం ప్రశాంతి, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

వంగర: సచివాలయాల్లో అందిస్తున్న ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని అరసాడ గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పరిశీలించారు. అనంతరం ఆధార్ సేవలపై ఆరా తీశారు. ప్రజలందరూ అందుబాటులోకి వచ్చిన ఆధార్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

### కిట్లు పంపిణీ

రాజాం: మండలంలోని సోపేరు, గార్రాజు చీపురుపల్లి, ముద్దాడ జోగివలస, బొమ్మినాయుడువలస, ఒమ్మి, తదితర గ్రామ పంచాయతీల్లో 'జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి సంబంధించిన కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ లావేటి సులోచన, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు బండి నరసింహులు, పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముల్ల చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, జేసీఎస్ కన్వీనర్ శ్రీరంగంనాయుడు, గెడ్డాపు అప్పలనాయుడు, తదితరులు ఆయా పంచాయతీల సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

### భగవన్నామస్మరణతో మోక్షం

రేగిడి: భగవన్నామస్మరణతోనే మోక్షం చేకూరుతుందని ఆధ్యాత్మిక వక్తలు జడ్డు జగ్గారావు, రామశేషు, తదితరులు అన్నారు. చైత్ర పౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక దత్తపీఠంలో ఆధ్యాత్మిక గురువు కిమిడి సత్యంనాయుడు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక జ్ఞానబోధ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, భగవంతుడి నామాన్ని నిత్యం స్మరిస్తే పాపాలు పోతాయన్నారు. మనిషిని తరింపజేసేది తారకమంత్రమని చెప్పారు. కార్యక్రమంలో దత్తపీఠం కన్వీనర్ రుంకు శ్రీనివాసరావు, పండిత నాగేశ్వరరావు, భాస్కరరావు, మురళి, సుబ్బారావు, ఎర్రాపాత్రుని హేమసుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యతలో రాజీ పడొద్దు..

వంగర: జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతలో రాజీ పడొద్దని ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు, ఎంఈఓ వై.దుర్గారావు తెలిపారు. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి వంటకాలను రుచి చూశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వసాది గోవిందరావు పాల్గొన్నారు.

### ఘనంగా ఊంజల్ సేవ

రాజాం సిటీ: మండల పరిధిలోని అంతకాపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఊంజల్ సేవ ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి ఊంజల్ సేవ చేపట్టినట్లు అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శేషుబాబు, సూపరింటెండెంట్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

### స్వయం ఉపాధితో యువతకు భవిష్యత్

రాజాం: స్వయం ఉపాధితో యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని నాబార్డ్ డీడీఎం టి.నాగార్జున అన్నారు. జీఎంఆర్ నైరేడ్‌లో నాబార్డ్ సహకారంతో జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషన్ శిక్షణను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషన్ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని.. వాటిని అందిపుచ్చుకునే విధంగా శిక్షణార్థులు కృషి చేయాలని సూచించారు. జీఎంఆర్‌వీఎఫ్ జీఎం జయకుమార్ మాట్లాడుతూ, ఈ శిక్షణకు ఓల్టాస్ సంస్థ సహకారంతో ఆధునిక పరికరాలు సమకూర్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో జీఎంఆర్ పీఏ అన్నంనాయుడు, జీఎంఆర్‌వీఎఫ్ ఏపీఎం సి.నాగరాజు, అధ్యాపకులు కె.జాషువ పాల్గొన్నారు.

### రోడ్ల విస్తరణకు సహకరించాలి

రాజాం: పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా జరుగుతున్న రోడ్డు పనులు త్వరితగతిన పూర్తికావడానికి ప్రజలు సహకరించాలని చీపురుపల్లి ఆర్డీఓ ఎ. అప్పారావు అన్నారు. గాయత్రీకాలనీ రోడ్డులో బొబ్బిలి జంక్షన్ వద్ద రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆంజనేయస్వామి, షిర్డీ సాయిబాబా మందిరం, వినాయకస్వామి ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తలు, అర్చకులతో గురువారం సమావేశమయ్యారు. వైఎస్సార్‌సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు సమక్షంలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు విస్తరణలో భాగంగా ఆలయాల ముందు భాగాలకు ఇబ్బంది వస్తే సహకరించాలని కోరారు. ఆలయాలకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడకుండా పనులు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, ఆర్‌అండ్‌బీ ఏఈ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ వైద్యం

సామాన్యుల ఆరోగ్యవరప్రదాయని ఫ్యామిలీ డాక్టర్ పథకం అమల్లోకి వచ్చింది. పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, లింగంగుట్ల గ్రామం వేదికగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇదే కార్యక్రమం బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో కూడా ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఆరంభమైంది. ఈ మేరకు ప్రతి ఇంటికీ వైద్యసేవలు అందనున్నాయి. దీర్ఘకాల వ్యాధులు, మంచానపడిన రోగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్న హర్షం సర్వత్రా వ్యక్తమవుతోంది.

–సాక్షి నెట్‌వర్క్



బొబ్బిలి: 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు



బాడంగి: బొత్సవానివలసలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రామారావు



తెర్లాం: పణుకువలసలో ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉమాలక్ష్మి, జెడ్పీటీసీ లూర్దు



మెంటాడ: కొంపంగిలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు ఆరంభిస్తున్న వైస్ ఎంపీపీ ఈశ్వరరావు



రేగిడి : వెంకటాపురంలో ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ అప్పలనరసమ్మ, వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెంనాయుడు, వావిలపల్లి జగన్ మోహన్‌రావు



రాజాం సిటీ: శ్యాంపురంలో ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ లావేటి సులోచన, జెడ్పీటీసీ సభ్యుడు బండి నరసింహులు



సంతకవిటి: చిత్తారిపురంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్ మోహన్‌రావు, తదితరులు

## పక్కాగా 'జగనన్నే మా భవిష్యత్..'



ఖండ్యాంలో కిట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణారావు

రేగిడి: మండలంలో ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పక్కాగా నిర్వహించాలని వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వావిలపల్లి జగన్ మోహన్‌రావు, జేసీఎస్ కన్వీనర్ పాలవలస రామచంద్రినాయుడు అన్నారు. మండలంలోని దేవుదళ, కొమెర, ఆడవరం, లక్ష్మీపురం, వెంకటాపురం, ఖండ్యాం, తదితర గ్రామాల్లో కార్యక్రమానికి సంబంధించిన కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకోవడంతో పాటు సీఎం స్టిక్కర్లు అంటించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

బొబ్బిలి: పట్టణ పరిధిలోని మల్లంపేటలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై గురువారం అవగాహన కల్పించారు. శుక్రవారం నుంచి జరిగే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి, వివరించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇంటి గోపాలరావు తెలిపారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు పంపిణీ చేశారు.

**జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై అవగాహన**

మెంటాడ: మండలంలోని కొండలింగాలవలస గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై గురువారం అవగాహన కల్పించారు. పార్టీ సాలూరు నియోజకవర్గ అధ్యక్షురాలు సిరిపురపు నాగమణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శుక్రవారం నుంచి జరిగే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో అందరూ పాల్గొని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల కన్వీనర్ త్రినాధరావు కోరారు. ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరించాలన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీ చేశారు.

### ప్రజల కష్టాలు తీర్చే పార్టీ వైఎస్సార్ సీపీ

బొబ్బిలి: ప్రజల కష్టాలు తీర్చే ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో గురువారం సమావేశమైన ఆయన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ ఏడో తేదీ నుంచి చేపట్టే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి, నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలను వివరించాలన్నారు. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలన్నారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి రేషన్ కార్డుల సవరణకు అవకాశం కల్పించడం జరుగుతోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఇంటి గోపాలరావు, శంబంగి వేణుగోపాల నాయుడు, పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

### పనితీరు మెరుగుపడాలి..

రాజాం: పట్టణంలోని వార్డు సచివాలయాల పనితీరు మెరుగుపడాలని మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డు అడ్మిన్‌లతో పాటు ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు అందజేసిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఇంటిపన్ను వసూళ్లు చేయడంతో పాటు అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ ఎంవీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### రైతుల సమక్షంలోనే సరిహద్దుల గుర్తింపు



సతివాడలో సర్వే సిబ్బందికి సూచనలిస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు

తెర్లాం: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా చేపట్టిన భూముల రీసర్వేలో రైతుల సమక్షంలోనే సరిహద్దుల గుర్తింపు చేపట్టాలని తహసీల్దార్ డోల రాజేశ్వరరావు సూచించారు. సర్వేలో భాగంగా మండలంలోని సతివాడ గ్రామంలో జరుగుతున్న గ్రౌండ్ ట్రూతింగ్‌ను గురువారం ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భూముల సరిహద్దులు గుర్తించేటప్పుడు రైతులు దగ్గరుండేలా చూసుకోవాలన్నారు. వారున్నప్పుడే హద్దులు గుర్తిస్తే ఇంకెప్పుడూ వారి మధ్య భూ తగాదాలు రావన్నారు. ఆయన వెంట మండల సర్వేయర్ వెంకటరమణ ఉన్నారు.

### మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధి వస్త్రపురి కాలనీ వద్ద గురువారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. చౌడేశ్వరిదేవి దేవాంగ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పాదచారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## సంక్షిప్తంగా...

**ఉచిత వైద్యశిబిరానికి స్పందన**

రాజాం సిటీ: పట్టణంలోని అమ్మవారికాలనీలో అర్బన్ పీహెచ్‌సీ వైద్యులు గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరానికి వచ్చిన రోగులకు రక్తపరీక్షలతో పాటు బీపీ, సుగర్ వంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యుడు చక్రవర్తి, సచివాలయ హెల్త్ కార్యదర్శి ఎం.భారతి, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**అంధుల పాఠశాలకు నగదు వితరణ**

రాజాం సిటీ: పట్టణంలోని సన్ స్కూల్ యాజమాన్యం అహోబిల రామానుజ జియర్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంధుల పాఠశాలకు రూ. 40 వేలు వితరణగా అందించారు. గురువారం స్థానిక సన్ స్కూల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో జియర్‌స్వామి మాట్లాడుతూ, విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగి లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, టీటీవీ రమణమూర్తి, పాఠశాల కరస్పాండెంట్ వై.భారతి, బీవీ అచ్యుతరావు, కె.సాయిప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**పన్నుల వసూలులో ప్రథమ స్థానం**

రాజాం సిటీ: అందరి సహకారంతోనే రాజాం మున్సిపాల్టీ ఈ ఏడాది పన్నుల వసూళ్లలో జిల్లాలోనే ప్రథమ స్థానం నిలవడం అభినందనీయమని కమిషనర్ డీటీవీ కృష్ణారావు అన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో అధిక పన్ను చెల్లించిన వారిని గురువారం సత్కరించారు. ప్రతి ఏడాది మాదిరిగా జీఎంఆర్ గ్రూపు ఈ ఏడాది సుమారు రూ. 27 లక్షల మేర పన్ను చెల్లించడంతో ఆ సంస్థ జనరల్ మేనేజర్ ఆర్.అన్నంనాయుడుకు మెమెంటో అందించి దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎంవీ నాగరాజు, ఏఈ రత్నాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

**ఆర్థికసాయం అందజేత**

మెంటాడ: మండలంలోని పోరాం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మండపాక అప్పలరాజు మృతి చెందారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి ప్రభుత్వం అందజేసిన రూ.10 వేల తక్షణ ఆర్థికసాయం గురువారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లెంక సన్యాసప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ప్రశాంతవాతావరణంలో జాతర**

సంతకవిటి: ఈనెల 7 నుంచి 9 వరకు మూడురోజుల పాటు జరగనున్న పగడాలమ్మ జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జాతర కమిటీ సభ్యులకు రాజాం రూరల్ సీఐ సీహెచ్ ఉపేంద్ర సూచించారు. ఎస్సై ఆర్. జనార్దనరావుతో కలిసి జాతర జరిగే జావాం గ్రామానికి గురువారం ఆయన చేరుకుని గ్రామపెద్దలతో మాట్లాడారు. పేకాట, లాటరీ వంటి జూదాలు నిర్వహించరాదన్నారు. అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తే కమిటీ సభ్యులు బాధ్యులవుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోనెల ప్రసాద్, మాజీ సర్పంచ్ రామకృష్ణంనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**పారా బ్యాడ్మింటన్‌లో రూపాదేవి ప్రతిభ**

రాజాం సిటీ: పట్టణంలోని ఎస్‌ఎల్‌టీఎస్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పడాల రూపాదేవి జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలో బంగారు పతకం గెలుపొందిందని కళాశాల చైర్మన్ టి.తవిటినాయుడు తెలిపారు. ఈ మేరకు విద్యార్థినిని గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నెల 23 నుంచి 26 వరకు ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీల్లో రూపాదేవి పాల్గొని ఈ ఘనత సాధించిందన్నారు.

**మండలంలో చెరువుల అభివృద్ధి**

రేగిడి: డలంలో అమృత్ సరోవర్ పథకం ద్వారా ఐదు సాగునీటి చెరువులను అభివృద్ధి చేసినట్లు ఆ పథకం ఏపీఓ ఎస్. హరనాథరావు అన్నారు. ఈ క్రమంలో సోమరాజుపేట శివాలయం మంచినీటి కోనేరు వద్ద గురువారం అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువు అభివృద్ధికి రూ. 10 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఇదివరకే ఐదు చెరువులను అభివృద్ధి చేశామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సవలాపురపు రమేష్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సవలాపురపు నర్సింహ అప్పారావు, టీఏ భారతి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

**రైతు సంక్షేమమే ధ్యేయం**

రేగిడి: రైతు సంక్షేమమే ధ్యేయంగా ఆర్‌బీకేలు పనిచేస్తున్నాయని.. రైతులు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సేవలందిస్తున్నాయని మండల వ్యవసాయశాఖాధికారి జి.మురళీకృష్ణ అన్నారు. ఉప్పర్నాయుడువలస ఆర్‌బీకే వద్ద వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌ను సీతారామ రైతుమిత్ర సంఘానికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా మండలంలో 18 ట్రాక్టర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కరణం గోవిందరావు, ఎంపీటీసీ సభ్యుడు పొగిరి అప్పలనాయుడు, వీఏఏ కెంబూరు శ్రీనివాసరావు, రైతు ఉత్పత్తి సంఘాల మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తాం

- ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల స్థాయి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో గురువారం సమావేశమైన ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకట్రెండు సీట్లలో గెలిచినంత మాత్రాన టీడీపీ నాయకులు తమదే అధికారమన్నట్లు మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందని, వారంతా వాపును చూసి బలుపు(బలం) అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 2014లో నియోజకవర్గంలోని ప్రజలు వేసిన ఓట్లతో గెలిచి మంత్రి పదవుల కోసం పార్టీ మారిన రాజులు నియోజవర్గానికి ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తాను ఏమేమి మంచి పనులు చేశానో చెప్పడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఒకసారి ప్రజలను మోసం చేసిన నాయకుడిని మళ్లీ ప్రజలు నమ్మరన్నారు. రాబోయే ఎన్నికలలో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మనందరి(నాయకుల) భవిష్యత్‌తో పాటు ప్రజల భవిష్యత్ బాగుంటుందన్నారు. ఎన్ని పార్టీలు కలిసినా రెండోసారీ సీఎం జగనే మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. ఏప్రిల్ ఏడో తేదీ నుంచి జరిగే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ప్రతిఒక్కరూ ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వం నాలుగేళ్లుగా చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలను వివరించాలన్నారు. అలాగే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి సంబంధించిన స్టిక్కర్లను ఆవిష్కరించి, కన్వీనర్లకు ఆ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, మండల జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ సింహాచలంనాయుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎస్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉమాలక్ష్మి

తెర్లాం: మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తెలియజేసిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను లేవనెత్తగా, సంబంధిత అధికారులు ఆయా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను వివరించారు. ఎం.ఆర్.అగ్రహారంలో మంచినీటి పథకం మంజూరు విషయమై సర్పంచ్ లొట్టి లక్ష్మి మాట్లాడగా, దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు సమాధానమిస్తూ రక్షిత మంచినీటి పథకం, పైపులైన్ పనులకు రూ.60 లక్షలు మంజూరయ్యాయని, ప్రస్తుతం టెండర్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. కూనాయవలసలో విద్యుత్ సమస్య ఉందని, దానిని పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యుడు బి.శ్రీనివాసరావు, సర్పంచ్ బోడెల విజయబాబు తెలియజేయగా ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ట్రాన్స్‌కో ఏఈ జోగినాయుడు వెల్లడించారు. కుసుమూరు వీఆర్‌ఓ విధులకు సక్రమంగా రావడం లేదని, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి, పొజిషన్ పత్రాలు ఇవ్వడం లేదని సర్పంచ్ తెంటు సత్యంనాయుడు తెలిపారు. దీనిపై తహసీల్దార్ రాజేశ్వరరావు స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తానని, వీఆర్‌ఓ విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. రంగప్పవలస, తమ్మయ్యవలసలో విద్యుత్ లో–ఓల్టేజి సమస్య ఉందని, దానిని పరిష్కరించాలని సర్పంచ్ శనపతి రాంబాబు కోరగా, మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ట్రాన్స్‌కో ఏఈ చెప్పారు. ఖరీఫ్ సీజన్‌కు విత్తనాలు సిద్ధం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని మండల వ్యవసాయాధికారి సునీల్‌కుమార్‌కు వైస్ ఎంపీపీ సత్యనారాయణ సూచించారు. మండలంలో పనిచేస్తున్న సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లందరితో ఈ నెల 12వ తేదీన సమావేశం ఏర్పాటు చేయాలని ఎంపీపీ ఉమాలక్ష్మి ట్రాన్స్‌కో ఏఈకి తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ లూర్దు, వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ పీఎంకె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలను వివరించండి

- ఎంపీపీ సురేష్ ముఖర్జీ



గృహసారథులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ

వంగర: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ అన్నారు. ఎం.సీతారాంపురం గ్రామంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. రాష్ట్రంలో అవినీతిరహిత పాలన సాగుతోందని, అలాగే పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. జగన్ మోహన్‌రెడ్డిని 2024లో మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ మరిశర్ల విజయలక్ష్మి, పార్టీ నాయకులు బూరాడ వెంకటరావు, కాంబోతుల శ్రీనివాసనాయుడు, బొక్కెల వెంకట అప్పలనాయుడు, యలకల వాసునాయుడు, కాంబోతుల సదానందం, బొత్స ప్రవీణ్, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు



మహిళకు ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: ప్రజాసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కాశిందొరవలస, నారాయణప్పవలస గ్రామాల్లో గురువారం పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, పార్టీలకు అతీతంగా ఆయన సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజాదరణను పొందుతున్నారన్నారు. అలాంటి సీఎంను వచ్చే ఎన్నికల్లోనూ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అంతకుముందు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి వేణుగోపాలనాయుడు, జెడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, నారాయణప్పవలస సర్పంచ్ జాగరపు శ్రీనివాసరావు, కాశిందొరవలస సర్పంచ్ కరణం దాలమ్మ, ఎంపీడీఓ అల్లు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

- ప్రాంతీయ వ్యవసాయాధికారి జనార్దనరావు



మాట్లాడుతున్న ప్రాంతీయ వ్యవసాయాధికారి జనార్దనరావు

రాజాం సిటీ: ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని అనకాపల్లికి చెందిన వ్యవసాయ ప్రాంతీయ అధికారి పీవీకే జనార్దనరావు అన్నారు. ఇంటర్న్‌షిప్ ద్వారా నైరా కళాశాల విద్యార్థులు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా పొగిరి గ్రామంలో 'రైతు సదస్సు–వ్యవసాయ ప్రదర్శన'పై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, రైతు ఉత్పాదక మినీ ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని.. దీంతో నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. నేలలో చిరుధాన్యాలు జల్లుకోవడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. రాజాం ఏడీఏ కె.చంద్రరావు మాట్లాడుతూ, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, తీగజాతి, సుగంధ ద్రవ్యాలు వంటి విత్తనాలు సాగుచేయడం వల్ల రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో సైంటిస్ట్ కె.లక్ష్మణ, ఏడీఏ కె.చంద్రరావు, ఏఓ ఎం.రేణుకాసాయి, సర్పంచ్ పొగిరి కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు పొగిరి లెనిన్, పి.రమాదేవి, పి.వెంకటరమణ, పి.భారతి, విద్యార్థులు సీహెచ్‌ఎస్‌జే ప్రసన్న, కె.స్నేహిత, కె.సాహితీ,పాల్గొన్నారు.